క్లుప్తంగా

గణిత సైన్యం ఫ్లెక్సీ ఆవిష్కరణ



అన్నవరం(జగ్గయ్యపేట): గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ముందస్తు గణిత దినోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు గణితానికి సంబంధించి రంగవల్లులతో అలరించారు. గణిత ఉపాధ్యాయుడు గోవిందన్ తయారు చేసిన గణిత సైన్యం ఫ్లెక్సీని ఉపాధ్యాయులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు శ్రీదేవి, విజయలక్ష్మి, వెంకటరావు, తదితరులు పాల్గొన్నారు.

ఎన్జీఓస్ సంఘ కార్యవర్గసమావేశం



కంచికచర్ల: ఏపీ ఎన్జీఓస్ సంఘ కార్యాలయంలో ఎన్జీఓస్ సంఘ కార్యవర్గ సమావేశం సంఘ అధ్యక్షుడు అయితం వెంకట శివారెడ్డి అధ్యక్షతన శనివారం జరిగింది. దీనిలో ఈనెల 31న రాష్ట్ర ఎన్జీఓస్ సంఘ ఎన్నికలు జరగనున్నాయని రాష్ట్ర జనరల్ సెక్రటరీగా ఎ.విద్యాసాగర్‌ను ఎన్నుకునేందుకు ఏకవాక్య తీర్మానం చేశామని శివారెడ్డి అన్నారు. సమావేశంలో కార్యదర్శి బీవీ రవికుమార్, ఉపాధ్యక్షులు వీవీ రెడ్డి, వై.దాసు, జాయింట్ కార్యదర్శి శ్రీనివాసరావు, మాజీ కార్యదర్శి మంగలపూడి భిక్షాలు తదితరులు పాల్గొన్నారు.

గండేపల్లిలో కొవ్వొత్తులతో ర్యాలీ



గండేపల్లి(కంచికచర్ల): గండేపల్లిలో పాస్టర్ కొండా స్టాలిన్ ఆధ్వర్యంలో శనివారం రాత్రి క్యాండిల్ సర్వీస్ చేశారు. పాస్టర్‌తోపాటు సీఎస్ఐ చర్చి కమిటీ సభ్యులు, స్త్రీల మైత్రీ సభ్యులు చిన్నారులు పాల్గొన్నారు. ఈ మేరకు పాస్టర్ మాట్లాడుతూ ప్రతి ఇంటికీ వెళ్లి క్రీస్తు జన్మ వృత్తాంతం తెలియజేయడానికి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో సంఘ నాయకుడు బొక్కా రవికుమార్, కల్పన, మందా అనూష, స్త్రీల మైత్రీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక భావన పెంపొందించుకోవాలి



బలుసుపాడు(జగ్గయ్యపేట): ఆధ్యాత్మిక భావనకు కూడా కొంత సమయాన్ని కేటాయించాలని ప్రముఖ తాత్వికులు గురుధామ్ ధర్మ క్షేత్రం వ్యవస్థాపకుడు గెంటేల వెంకటరమణ పేర్కొన్నారు. గ్రామంలోని గురుధామ్‌లో సద్గురు శివానందమూర్తి జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. అనంతరం బాపట్ల జిల్లెళ్ళమూడి అమ్మవారి పుత్రులు విశ్వజనని పరిషత్ ట్రస్ట్ వంశపారంపర్య ధర్మకర్త బ్రహ్మాండం రవీంద్రరావు దంపతులకు శ్రీ శివానంద ఆధ్యాత్మిక సామాజిక సేవా పురస్కారాన్ని గెంటేల అందజేశారు. కార్యక్రమంలో పిన్నమనేని సిద్ధార్థ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ డైరెక్టర్ జనరల్ చదలవాడ నాగేశ్వరరావు, ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్, జనసేన జిల్లా అధ్యక్షుడు సామినేని ఉదయభాను, అల్ట్రాటెక్ సిమెంట్స్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అమిత్‌షా రాజీనామా చేయాలి

తోటచర్ల(పెనుగంచిప్రోలు): కేంద్ర హోం మంత్రి అమిత్‌షా పార్లమెంట్‌లో రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పేరును ప్రస్తావిస్తూ అనుచితంగా మాట్లాడినందుకు రాజీనామా చేయాలని వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ జిల్లా నేత కన్నమాల శామ్యూల్ డిమాండ్ చేశారు. శనివారం గ్రామంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ఎస్సీ సెల్ నాయకులు కన్నమాల శ్రీనివాసరావు, పులగం నాగార్జున, శీలం భిక్షాలు తదితరులు పాల్గొన్నారు.

● పెనుగంచిప్రోలు టౌన్‌సెంటర్‌లో అంబేద్కర్ యూత్ సభ్యులు నల్లరిబ్బన్లుతోపాటు నిరసన తెలిపి అమిత్‌షా చిత్రపటాలను దహనం చేసి నిరసనవ్యక్తం చేశారు.

అంతులేని అభిమానం

వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు శనివారం వాడవాడలా ఘనంగా నిర్వహించారు. కేక్‌లు కోసి జగన్‌మోహన్‌రెడ్డిపై అంతులేని అభిమానం చూపారు. నేతలు, కార్యకర్తలు, అభిమానులు అన్నదానాలు, పండ్లు, దుస్తులు పంపిణీ చేశారు. సంక్షేమ సారథిగా జనరంజక పాలన చేశారని అభిమానులు కొనియాడారు.

జగ్గయ్యపేట, నందిగామలో ఘనంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు



బలుసుపాడులో కేక్ కట్ చేసి మహిళలకు పంపిణీ చేస్తున్న నియోజకవర్గ సమన్వయకర్త తన్నీరు, నేతలు

జగ్గయ్యపేట: సంక్షేమ సారథి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు మండలంలోని ఆయా గ్రామాల్లో శనివారం ఘనంగా నిర్వహించారు. బలుసుపాడులో సర్పంచ్ యడ్లపల్లి సూరిబాబు ఆధ్వర్యంలో ఎస్సీ కాలనీలో కేక్‌ను నియోజకవర్గ సమన్వయకర్త తన్నీరు నాగేశ్వరరావు కట్ చేశారు. కార్యక్రమంలో జిల్లా మహిళా కన్వీనర్ సంపత విజిత, ఎంపీపీల సంఘ రాష్ట్ర అధ్యక్షుడు మార్కపూడి గాంధీ, నాయకులు శీలం ప్రభాకరరావు, బూడిద నరసింహారావు, గోపి, అమ్మనబోయిన మేరి, వట్టెం మనోహర్, జగదీష్, బద్యా నాయక్, నంబూరి రవి, యూత్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం కాలనీలోని అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. షేర్‌మహ్మద్‌పేటలో నాయకులు ప్రధాన సెంటర్‌లో కేక్ కోశారు. ఈ కార్యక్రమంలో గుర్రం నరసింహారావు, కాకనబోయిన నాగరాజు, గద్దం రామకృష్ణ, చల్లా సుశీలం, దాదాసాహెబ్ తదితరులు పాల్గొన్నారు. చిల్లకల్లులోని ఎస్సీ కాలనీ వద్ద కేక్ కట్ చేశారు. నేతలు సంపత విజిత, మాతంగి నాగబాబు, మండవ శ్రీనివాస గౌడ్, దొంగల జానకి రామయ్య, బుల్లెయ్య, నాయకులు పాల్గొన్నారు. గౌరవరం ప్రధాన సెంటర్‌లో జరిగిన కార్యక్రమంలో మందడపు జగదీష్, అన్నాబత్తుల శ్రీనివాసరావు, బూతుకూరి శ్రీనివాసరెడ్డి, కందుల నరిసిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పెనుగంచిప్రోలు: ప్రజల సంతోషమే ధ్యేయంగా జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిందని వైఎస్సార్ సీపీ ఎంపీపీల సంఘ రాష్ట్ర అధ్యక్షుడు, ఎంపీపీ మార్కపూడి గాంధీ అన్నారు. జగనన్న పుట్టినరోజు వేడుకలు పురస్కరించుకుని శనివారం స్థానిక మండల సత్రం సెంటర్లో కేక్ కట్ చేశారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మైనింగ్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ బత్తుల రామారావు, సుబ్బాయిగూడెం సర్పంచ్ పాపినేని వెంకటేశ్వరరావు, ట్రేడ్ యూనియన్ నాయకులు దేరంగుల శ్రీనివాసరావు, ఏఎంసీ మాజీ డైరెక్టర్ తమ్మిశెట్టి సోమయ్య, నాయకులు నలబోతు వెంకటేష్, దారా వెంకటేశ్వరరావు, ఎం.దాసు, చింతమాల రాంబాబు, కరీమ్, తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్రం మధిర మదర్‌థెరిసా మానసిక వికలాంగుల పునరావాస కేంద్రంలో బత్తుల రామారావు ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు.

పోలంపల్లి(వత్సవాయి): వత్సవాయి, దబ్బాకుపల్లి, కంభంపాడు, మక్కపేట, భీమవరం, పోలంపల్లి గ్రామాల్లో అభిమానులు, కార్యకర్తలు, నేతలు కేక్‌లు కట్ చేసి చిన్నారులకు మిఠాయిలను పంచారు. పోలంపల్లిలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటుచేసి పలువురు యువకులు రక్తదానం చేశారు. కార్యక్రమంలో మాజీ సొసైటీ అధ్యక్షుడు కాటేపల్లి రవికుమార్, సర్పంచ్ మాడుగుల లాజర్, మండల బీసీ సెల్ అధ్యక్షులు రాగం కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

వీరులపాడు: జుజ్జూరు గ్రామంలో మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం జగన్ పుట్టినరోజు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్సీ అరుణకుమార్, షస్త్రక్ షహనాజ్ బేగం, పూలా రాంబాబు, షేక్ ఫయాజ్ పాల్గొన్నారు.

● పెద్దాపురంలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో ఎంపీపీ కోటేరు లక్ష్మి, మండల కన్వీనర్ ఆవుల రమేష్‌బాబు, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు కోటేరు ముత్తారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

● అల్లూరులో జరిగిన వేడుకల్లో కోటేరు సూర్యనారాయణ రెడ్డి, బండెల రాణి, వేమూరి ఆదాం, బెల్లంకొండ నాగేశ్వరరావు, కుంపటి శ్రీను, రాజగోపాల్ రెడ్డి, పలువురు నాయకులు పాల్గొన్నారు.

జగ్గయ్యపేట అర్బన్: వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి ఇంటూరి రాజగోపాల్(చిన్నా) ఆధ్వర్యంలో స్థానికంగా భారీ అన్నదానం నిర్వహించారు. సుమారు 4 వేల మందికి పైగా పేదలు, పార్టీ కార్యకర్తలు, జగనన్న అభిమానులు అన్నదానంలో పాల్గొన్నారు.

జగ్గయ్యపేట అర్బన్: మదర్‌థెరిస్సా మానసిక దివ్యాంగుల పునరావాస కేంద్రంలో మైనింగ్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ బత్తుల రామారావు ఆధ్వర్యాన కేక్ కోసి అన్నదానం చేశారు.

పెనుగంచిప్రోలు: స్థానిక పాత సినిమాహాల్ సెంటర్‌లో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. తొలుత మహానేత వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేశారు. వైఎస్సార్ సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వేల్పుల రవికుమార్, సర్పంచ్ వేల్పుల పద్మకుమారి, ఆలయ డైరెక్టర్ బెజవాడ శ్రీనివాసరావు, నాయకులు చుంచు భూషణం, బత్తుల వెంకటనర్సు, ఓర్సు కొండలు, గోపయ్య, రంగిశెట్టి దుర్గాప్రసాద్, నాగబాబు, షేక్ నూర్‌బాబు, మదార్, తదితరులు పాల్గొన్నారు.

జగ్గయ్యపేట అర్బన్: అనేక సంక్షేమ పథకాలను అమలు చేసి సంచలనం సృష్టించిన ఏకైక ముఖ్యమంత్రిగా దేశంలో వైఎస్సార్ సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చరిత్ర సృష్టించాడని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ తన్నీరు నాగేశ్వరరావు అన్నారు. జగన్ పుట్టినరోజు వేడుకలను పట్టణంలో శనివారం పట్టణ పార్టీ విభాగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రిక్షా కార్మికులకు దుప్పట్లను, స్థానిక ప్రభుత్వాస్పత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు వట్టెం మనోహర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర ఎంపీపీల సంఘం అధ్యక్షుడు మార్కపూడి గాంధీ, పార్టీ మండల అధ్యక్షుడు బూడిద నరసింహారావు, మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ హఫీజున్నీసా ఫిరోజ్‌ఖాన్, జిల్లా వక్ఫ్ బోర్డు కార్యదర్శి జుబేర్, పార్టీ పట్టణ మాజీ అధ్యక్షుడు చౌడవరపు జగదీష్, విజయవాడ దుర్గ గుడి డైరెక్టర్ నంబూరి రవి, సీనియర్ నాయకుడు, మాజీ ఎంపీపీ పెంటి శ్రీనివాసరావు, రాష్ట్ర ఎస్టీసెల్, ఎస్సీ సెల్ నాయకులు బద్ధూనాయక్, కన్నమాల శామ్యూల్, జిల్లా మహిళా అధ్యక్షురాలు సంపత విజిత, జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లా వైకుంఠరావు, జిల్లా కార్యదర్శి మాతంగి నాగరాజు, న్యాయవాది సత్యశ్రీనివాస్, ఏఎంసీ మాజీ డైరెక్టర్లు పింగళి నర్సింహరెడ్డి, మన్నె రాంబాబు, నాయకులు జవ్వాజి నరసింహారావు, గోగుల వెంకయ్య, పెంటయ్య, గంగోలు వినోద్, సర్పంచ్ బ్రహ్మం, వివిధ అనుబంధ విభాగాల ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



పేటలో దుప్పట్లు పంపిణీ చేస్తున్న తన్నీరు నాగేశ్వరరావు, పార్టీ నేతలు

కంచికచర్ల : కంచికచర్ల నెహ్రూబొమ్మ సెంటర్‌లో పార్టీ పట్టణ అధ్యక్షుడు వేమా సురేష్‌బాబు అధ్యక్షతన జరిగిన వేడుకల్లో ఎమ్మెల్సీ అరుణ్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే జగన్మోహనరావు పాల్గొన్నారు. అభిమానులు బాణసంచా కాల్చారు. అనంతరం మూడు వేల మందికి అన్నసమారాధన చేశారు. నేతలు కాలవ పెదబాబు, దేవరకొండ గురవయ్య, చింతా రవీంద్రనాథ్, మార్త శ్రీనివాసరావు, ఎం.పాండు, మాడుగుల శంకర్, డి.శ్రీనివాసరావు, పొన్నపూల శ్రీనివాసరావు, ఆకుల రామారావు, వేమా శివకోటి, గద్దల మహేష్, రెడ్డి నాని, దాసరి రాంబాబు, ఆవల రమేష్, కోటేరు ముత్తారెడ్డి, మార్త రజినీ, అమర్లపూడి యోహాన్, మేకల బాబు, సృజినీకుమార్, మాగుడుల ఆంజనేయులు, మధుబాబు, పాల్గొన్నారు.

● అరుంధతీ నగర్‌లో మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు జరిగాయి, ముందుగా ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహనరావు కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. కార్యక్రమంలో మాడుగుల శంకర్, గొర్రెపాటి రాజు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



మోగులూరులో కేక్ కట్ చేస్తున్న వైస్ ఎంపీపీ మల్లికార్జునరావు తదితరులు

● మండలంలోని మోగులూరు, గండేపల్లి, కీసర, గొట్టుముక్కల, పరిటాల, చెవిటికల్లు, వేములపల్లి, కొత్తపేట తదితర గ్రామాల్లో జరిగిన వేడుకల్లో ఎంపీపీ షేక్ మలక్‌బషీర్, వైస్ ఎంపీపీలు బండి మల్లికార్జునరావు, వెలగలేటి మాధవి, సర్పంచులు యద్దనపూడి ఆనందజ్యోత్స్న, బి.రవికుమార్, గుదే అక్కారావు, గుదే సాంబశివరావు, ఆలోకం శ్రీనివాసరావు, యర్రగుంట శ్రీనివాసరావు, తంగెళ్లమూడి రామారావు, మంగలపూడి సన్నీ, మంగలపూడి కోటిబాబు, శివరెడ్డి ఎంపీటీసీ సభ్యులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ సారథి జగన్

చందర్లపాడు(నందిగామ టౌన్): సంక్షేమ సారథి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని నేతలు కొనియాడారు. పున్నవల్లి, తుర్లపాడు, చందర్లపాడులో నిర్వహించిన జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహనరావు కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు ముక్కపాటి నరసింహారావు, ఎంపీపీ గుడేటి నాగమల్లేశ్వరి, నాయకులు వైఎస్ఎన్ ప్రసాద్, వెలగపూడి వెంకటేశ్వరరావు, కోట సత్యనారాయణ, పెర్మసాని నరసింహారావు, స్వామి, పలువురు నాయకులు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

● రాఘవాపురం, కమ్మవారిపాలెం గ్రామాల్లో జరిగిన వేడుకల్లో పెసరమల్లి సురేష్, మంచాల చంద్రశేఖర్, నెలకుదిటి శివనాగేశ్వరరావు, రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.



మాగల్లు వృద్ధాశ్రమంలో అన్నదానం చేస్తున్న నాయకులు



చందర్లపాడులో జరిగిన వేడుకలు

ప్రజలకు మంచి చేశారు

నందిగామ టౌన్: వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు మంచి చేసి ఓడిపోయారు తప్ప ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోలేక, అసత్య హామీలతో పాలన సాగించి, ప్రజలను వంచించి ఓడిపోలేదని శాసన మండలి సభ్యుడు డాక్టర్ మొండితోక అరుణకుమార్, మాజీ శాసన సభ్యుడు డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు పేర్కొన్నారు. స్థానిక గాంధీ సెంటరులోని మహానేత విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం జగన్ జన్మదిన కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ ఆధ్వర్యంలో భారీ అన్నదానం, ప్రభుత్వాస్పత్రిలోని రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్ చైర్మన్‌లు ఓర్సు లక్ష్మి, పాకాలపాటి కిరణ్, జిల్లా కార్యదర్శి మంగునూరు కొండారెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్‌లు మహ్మద్ మస్తాన్, మార్త రసజనీ, ఎంపీపీ ఆకుల హనుమంతరావు, పట్టణ, మండల కన్వీనర్‌లు దొంతిరెడ్డి దేవేందర్‌రెడ్డి, మంచాల చంద్రశేఖర్, నాయకులు కన్నెకంటి జీవరత్నం, నెలకుదిటి శివనాగేశ్వరరావు, రామిరెడ్డి సీతయ్య, పట్టా శ్రీను, చిరుమామిళ్ల శ్రీనివాసరావు, బందారు గంగమ్మ, మందా మరియమ్మ, షేక్ యాకుబ్ అలీ, తోట అంజారావు, వడ్డెల్లి శ్రీను, సూరె రామారావు, పలువురు నాయకులు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

● మండలంలోని మాగల్లు గ్రామంలోని ఖాసిం అండ్ ఖాసిం వృద్ధాశ్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పాకాలపాటి కిరణ్ ఆధ్వర్యంలో వృద్ధులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో బేతపూడి ప్రకాష్, దారా రామకృష్ణ, పాకాలపాటి ఉదయ భాస్కర్, యాదాల మనోజ్, దక్కమాడుగుల గోపి, పుల్లయ్య, నిఖిల్, సాగర్, రాజేష్, రాహుల్, పలువురు నాయకులు పాల్గొన్నారు.



నందిగామ గాంధీ సెంటర్‌లో జరిగిన పుట్టిన రోజు వేడుకలు



పెనుగంచిప్రోలు పీహెచ్‌సీలో రోగులకు పండ్లు పంచుతున్న ఎంపీపీ గాంధీ, నాయకులు



రక్తదానం చేసిన యువకులకు ప్రశంసాపత్రాలు అందిస్తున్న నేతలు



ఇంటూరి చిన్నా ఆధ్వర్యాన అన్నదానం



మదర్‌థెరిస్సా మానసిక దివ్యాంగుల పునరావాస కేంద్రంలో..



కేక్ కటింగ్ చేస్తున్న వైఎస్సార్ సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వేల్పుల రవికుమార్, సర్పంచ్ పద్మకుమారి

ఘనంగా సెమీక్రిస్మస్ వేడుకలు

నందిగామ టౌన్: పట్టణంలోని జక్రయ్య చర్చిలో నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ నియోజకవర్గ దైవ సేవకులు సెమీ క్రిస్మస్ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా దైవ సేవకులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి కేక్ కోశారు. వేడుకల్లో భాగంగా వేడుకల్లో భాగంగా 200 కుటుంబాలకు చెందిన 400 మందికి ఎమ్మెల్సీ అరుణకుమార్, మాజీ ఎమ్మెల్యే జగన్‌మోహనరావులు నూతన దుస్తులు పంపిణీ చేశారు. అనంతరం భారీ అన్నదానం జరిగింది. అరుణకుమార్, జగన్‌మోహనరావులను ఫాస్టర్‌లు ఘనంగా సత్కరించారు. నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షుడు బొక్కా జార్జిముల్లర్, పాల్ శంకర్ రెడ్డి, హనోక్, వైఎస్సార్ సీపీ నేతలు పాల్గొన్నారు.



నందిగామలో సెమీ క్రిస్మస్ వేడుకల్లో అరుణకుమార్, జగన్‌మోహనరావు, పాస్టర్‌లు

వైఎస్సార్ సీపీ కార్యకర్తలపై దాడి

పెనుగంచిప్రోలు: పెనుగంచిప్రోలులో వైఎస్సార్ సీపీ కార్యకర్తలపై దాడి జరిగిన ఘటన శనివారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన గజ్జి నరసింహారావు తన పొలం నుంచి ట్రాక్టర్‌పై వస్తుండగా పాతకక్షలతో అడ్డగించి స్థానికులు గజ్జి నాగరాజు, శివ, గురవయ్య, రాంబాబు , అనసూర్య కర్రలతో దాడి చేసి గాయపరిచారని, అడ్డు వచ్చిన తన తల్లిదండ్రులు గోపాలస్వామి, ఆదిలక్ష్మిపై కూడా దాడి చేశారన్నారు. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేశారన్నారు. గాయపడిన వారిని జగ్గయ్యపేట ప్రభుత్వాస్పత్రి వద్ద వైఎస్సార్ సీపీ సమన్వయకర్త తన్నీరు నాగేశ్వరరావు నాయకులు పరామర్శించారు. జరిగిన ఘటనను వారు తీవ్రంగా ఖండించారు.



పెనుగంచిప్రోలులో గాయపడిన వారిని పరామర్శిస్తున్న తన్నీరు నాగేశ్వరరావు

జేఎన్టీయూ సెంట్రల్ జోన్ ఖోఖో సెలక్షన్స్

కేతనకొండ(ఇబ్రహీంపట్నం): జేఎన్టీయు కాకినాడ సెంట్రల్ జోన్ అంతర కళాశాలల ఖోఖో సెలక్షన్స్ కేతనకొండ ఆర్కే ఇంజినీరింగ్ కళాశాలలో జరిగాయి. పోటీలను కళాశాల చైర్మన్, చీరాల నియోజకవర్గం ఎమ్మెల్యే మద్దులూరు మాల కొండయ్య శనివారం ప్రారంభించి మాట్లాడారు. తమ కళాశాలలో ప్రతి ఏడాది బాక్సింగ్ పోటీలు నిర్వహిస్తున్నామని, ఈ ఏడాది ఖోఖో సెలక్షన్స్ జరపడం ఆనందంగా ఉందన్నారు. జేఎన్టీయూకే స్పోర్ట్స్ కౌన్సిల్ చైర్మన్ శ్యాం కుమార్ మాట్లాడారు. 23 కళాశాలలకు చెందిన క్రీడాకారులు పోటీల్లో పాల్గొని హోరాహోరీగా తలపడ్డారు.

గోడలపై గణితం



గ్రామంలో ప్రధాన వీధుల్లోని గోడలపై గణిత ప్రయోజన వేదిక

● గణిత ఉపాధ్యాయుడి వినూత్న ఆలోచన
● వీధుల్లో గోడలపై ప్రయోజన వేదికలు

అన్నవరం(జగ్గయ్యపేట): గణితమంటే చాలా మంది భయపడుతుంటారు. కష్టమైనదిగా భావిస్తుంటారు. ఆ భయాన్ని తొలగించడానికి వినూత్న ఆలోచన చేశారు. పాఠశాల విద్యార్థులకే కాకుండా పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే వారికి, గణితంలో ప్రాథమికంగా ఓనమాలు నేర్చుకునేందుకు సులభతరంగా గోడలపై గణితం ప్రయోజన వేదికలను పలుచోట్ల ఏర్పాటు చేసి ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. ఆయనే మండలంలోని అన్నవరం మండలపరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల గణిత ఉపాధ్యాయుడు ఎ.జె.గోవిందన్

ఏడేళ్లుగా గణితంపై ప్రచారం

పాఠశాల గణిత ఉపాధ్యాయుడిగా ఏడేళ్ల క్రితం గోవిందన్ ఇక్కడకు వచ్చాడు. అప్పటి నుంచి పాఠశాలలోని విద్యార్థులకు వినూత్నంగా అర్థమయ్యే రీతిలోనే బోధిస్తూ ముందుకు సాగుతున్నాడు. తన ఆలోచనలతో గణిత ప్రయోజన వేదికలు ఏర్పాటు చేయాలనే లక్ష్యంగా ఎంచుకున్నాడు. తను పనిచేసే పాఠశాల విద్యార్థులకే కాకుండా పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే వారికి, గణితంలో బేసిక్ నాలెడ్జి తక్కువ ఉన్న వారికి గ్రామంలో ప్రధాన వీధుల్లో, బస్ షెల్టర్లతో పాటు 13 చోట్ల ప్రయోజన వేదికలు ఏర్పాటు చేశాడు.

వేదికల్లో 11 అంశాలు

ఉపాధ్యాయుడు సొంత ఖర్చుతో 13 చోట్ల ఇంటి యజమానుల అనుమతితో గోడలపై ప్రయోజన వేదికలు ఏర్పాటు చేసి వాటిని చూడటానికి సూచిక బోర్డులు అందుబాటులోకి తెచ్చారు. ముఖ్యంగా గోడలపై స్థాన విలువలు, కోణాలు–వాటి రకాలు, త్రిభుజాలు–ధర్మాలు, ప్రధాన సంఖ్యలు, త్రిభుజంలోని మూడు కోణాలు మొత్తం నిరూపణ, బహుభుజాలు–వాటి ధర్మాలు, సర్వ సమీకరణాలు జ్యామితీయంగా చూపుట, గణిత శాస్త్రవేత్త శ్రీనివాసరామానుజన్ చరిత్ర, వాస్తవ సంఖ్యలు, సంఖ్యామానం వంటివి అర్థమయ్యే రీతిలో రంగు రంగు అక్షరాలతో ప్రచురించాడు. ముఖ్యంగా తెలంగాణా సరిహద్దులోని బస్ షెల్టర్‌ను, గ్రామంలోని బలుసుపాడు రోడ్డులోని బస్‌షెల్టర్లను గణిత ప్రయోజనశాలలుగా మార్చేశాడు. ప్రజల్లో సామాజిక చైతన్యానికి ఓ ఆడపిల్లను కోల్పోతే ఏం జరుగుతుందో అని ఏర్పాటు చేసిన వేదికలు పలువురిని ఆలోచింపజేస్తున్నాయి.



అన్నవరంలో ఓ ఇంటి గోడపై ఆడపిల్లను కోల్పోతే జరిగే నష్టాలను వివరిస్తూ ఏర్పాటు చేసిన వేదిక

గణితంపై మరింత ఆసక్తి పెంచుతా



గణితంపై ఆసక్తి పెంచడానికి మరిన్ని వినూత్న కార్యక్రమాలు చేపడతాను. మా పాఠశాల విద్యార్థులు గణితంలో 90 శాతం ఉత్తీర్ణత సాధిస్తున్నారు. ఈ ప్రయోజన వేదికలు ఏర్పాటు చేయడంతో పాఠశాల సెలవు రోజుల్లో ఉపయోగపడుతున్నాయి. వీటి ఏర్పాటుకు నాతోటి ఉపాధ్యాయులు, గ్రామస్తులు ప్రోత్సహిస్తున్నారు.

–ఎ.జె.గోవిందన్, గణిత ఉపాధ్యాయుడు, అన్నవరం

రెవెన్యూ సదస్సులతో దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం

నందిగామ టౌన్: రెవెన్యూ సదస్సులతో రైతుల భూములకు సంబంధించిన దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించుకోవచ్చని తహసీల్దార్ సురేష్‌బాబు చెప్పారు. తక్కెళ్లపాడులో శనివారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పట్టాదారు పాస్ పుస్తకం, భూసర్వే, తదితర సమస్యలు పరిష్కరించాలని రైతులు దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

వేములపల్లి(కంచికచర్ల): రైతుల భూముల్లో భూ వివాదాలకు తావులేకుండా పరిష్కరించడానికి డిప్యూటీ తహసీల్దార్ మానస పేర్కొన్నారు. వేములపల్లి సచివాలయంలో శనివారం రెవెన్యూ గ్రామసభ జరిగింది. పట్టాదార్ పాసు పుస్తకాలు, కొలతలు, హద్దులు తేడాలున్నాయని రైతుల నుంచి సమస్యలు పరిష్కరించాలని 11 అర్జీలు వచ్చాయని, వచ్చిన అర్జీలను త్వరితగతిన పరిష్కరిస్తామని డీటీ అన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ వెంకట్, వీఆర్వో, కొండపల్లి బ్రహ్మం, రైతులు పాల్గొన్నారు.



వేములపల్లిలో జరిగిన సదస్సులో అర్జీలు తీసుకుంటున్న డీటీ మానస